# Prime Minister’s Departure Statement ahead of his visit to Rome and Glasgow

October 28, 2021

## రోమ్ మరియు గ్లాస్గో పర్యటన నేపథ్యంలో ప్రధాన మంత్రి బయలుదేరే ముందు (డిపార్చర్) సందేశం

అక్టోబర్ 28, 2021

ఇటలీ ప్రధాన మంత్రి గౌరవనీయ మారియో డ్రాగీ ఆహ్వానం మేరకు 2021 అక్టోబర్ 29-31 తేదీల్లో నేను ఇటలీలోని రోమ్‌లో పర్యటించనున్నాను, తదనంతరం బ్రిటన్ ప్రధాని గౌరవనీయ బోరిస్ జాన్సన్ ఆహ్వానం మేరకు 2021 నవంబర్ 1-2 తేదీల్లో యునైటెడ్ కింగ్‌డమ్‌లోని గ్లాస్గోలో నేను పర్యటిస్తాను.

రోమ్‌లో నేను జీ20 నాయకుల సదస్సుకు హాజరుకానున్నాను. మహమ్మారి బారి నుండి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అలాగే ఆరోగ్య రంగం రికవరీ, సుస్థిర అభివృద్ధి, ఇంకా వాతావరణ మార్పు (క్లైమేట్ చేంజ్)పై జరగనున్న చర్చల్లో ఇతర జీ20 నాయకులతో కలిసి నేను పాల్గొంటాను. 2020లో మహమ్మారి వ్యాప్తి నాటి నుండి వ్యక్తిగతంగా నేతలు పాల్గొంటున్న మొట్టమొదటి జీ20 సదస్సు ఇది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను సమీక్షించేందుకు అలాగే మహమ్మారి బారి నుండి ఆర్థిక వ్యవస్థను తిరగి పూర్వపు స్థాయికి బలోపేతం చేయడం ఇంకా సమ్మిళితంగా పునర్నిర్మించుకోవవడానికి జీ20 ఒక ఛోదక శక్తిగా ఎలా పనిచేస్తుందనే దానిపై ఆలోచనలను పంచుకోవడానికి ఈ సదస్సు మాకు వీలు కల్పించనుంది.

ఇటలీలో నా పర్యటన సందర్భంగా, పవిత్రమైన పోప్ ఫ్రాన్సిస్‌ను కలుసుకోవడానికి అలాగే సెక్రటరీ ఆఫ్ స్టేట్ గౌరవనీయ కార్డినల్ పియెట్రో పారోలిన్‌తో భేటీ అయ్యేందుకు నేను వాటికన్ సిటీని సందర్శించనున్నాను.

జీ20 సదస్సు సందర్భంగా, ఇతర భాగస్వామ్య దేశాల నేతలతో కూడా నేను సమావేశమవుతాను అలాగే ఆయా దేశాలతో భారత్ యొక్క ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై వారితో చర్చిస్తాను.

అక్టోబర్ 31న జీ20 సదస్సు ముగింపు అనంతరం, వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి కార్యాచరణ ఒడంబడిక (యూఎన్ఎఫ్‌సీసీసీ)కు సంబంధించిన 26వ భాగస్వామ్య దేశాల సదస్సు (కాప్-26)కు హాజరయ్యేందుకు నేను గ్లాస్గోకు పయనమవుతాను. 'ప్రపంచ నాయకుల సదస్సు (డబ్ల్యూఎల్ఎస్)' పేరుతో

2021 నవంబర్ 1-2 తేదీల్లో  జరగనున్న కాప్-26 ఉన్నత స్థాయి సమావేశంలో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాధినేతలు/ప్రభుత్వాధినేతలతో కలిసి నేను పాల్గొంటాను.

మన భూగ్రహం విషయంలో అత్యంత గౌరవభావంతో, ప్రకృతి మరియు సంస్కృతితో కలిసిమెలిసి సామరస్యంగా జీవించే మన సాంప్రదాయానికి అనుగుణంగా, పరిశుద్ధ మరియు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని మరింతగా విస్తరించేందుకు, ఇంధన సామర్థ్యాన్ని పెంచేందుకు, అడవులను విస్తరించేందుకు అలాగే జీవ వైవిధ్యం విషయంలో మేము ప్రతిష్టాత్మక చర్యలను చేపట్టనున్నాము. వాతావరణ అనుకూలత, ఉపశమనం అలాగే పునరుద్ధరణకు సంబంధించి ఇంకా బహుళపక్ష పొత్తులను కుదుర్చుకోవడంలో సమిష్టి కృషి విషయంలో భారత్ ఇప్పుడు కొత్త రికార్డులు సృష్టిస్తోంది. పునరుత్పాదక ఇంధనం, పవన మరియు సౌర విద్యుత్ స్థాపిత సామర్థ్యానికి సంబంధించి అగ్రగామి దేశాల్లో ఒకటిగా భారత్ నిలుస్తోంది. వాతావరణ మార్పుల విషయంలో భారత్ యొక్క అద్భుతమైన ట్రాక్ రికార్డ్ అలాగే మనం సాధించిన విజయాలను డబ్ల్యూఎల్ఎస్‌లో నేను పంచుకుంటాను.

కార్బన్ ఉద్గారాల విడుదలకు సంబంధించి సమానత్వంతో కూడిన పంపిణీ, ఉపశమనం కోసం తోడ్పాటు అలాగే అనుకూలత ఇంకా పునరుద్ధరణ నిర్మాణ చర్యలు, ఆర్థికపరమైన నిధుల సమీకరణ, సాంకేతికత బదిలీ అదేవిధంగా పర్యావరణానుకూల మరియు సమ్మిళిత అభివృద్ధి కోసం సుస్థిరమైన జీవన శైలితో సహా వాతావారణ మార్పులకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరాన్ని కూడా నేను ప్రధానంగా హైలైట్ చేస్తాను.

భాగస్వామ్య దేశాలకు చెందిన నాయకులు, ఇన్నోవేటర్లు అలాగే అంతర్ ప్రభుత్వ సంస్థలతో సహా అన్ని పక్షాలను కలుసుకోవడానికి ఇంకా పర్యావరణానుకూల వృద్ధిని మరింత పెంపొందించేందుకు గల అవకాశాల అన్వేషణకు కాప్-26 సదస్సు ఒక సదావకాశాన్ని కల్పించనుంది.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 28, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.